అగ్రశ్రేణి దినపత్రికలకు పోటీగా.. జర్నలిజంలో విలువలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్న కోస్తాఎన్‌కౌంటర్ దినపత్రికను పాఠకులకు మరింత చేరువ చేసేందుకు ఈ మా ప్రయత్నం. కింద పేర్కొన్న విధంగా ఈ పేపర్‌ను గూగుల్లోకి వెళ్ళి ఎవరైనా సరే చక్కగా చదువుకోవచ్చు.
www.costaencounter.com

కోస్తా ఎన్‌కౌంటర్

AP POSTAL H/RMY/101/2018-20

తెలుగు దినపత్రిక

సంపుటి : 3 సంచిక : 233 | ఆదివారం, ఫిబ్రవరి 3, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-

Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam



ఎన్ని 'కల' బడ్జెట్లు

అందరూ ఆ పాఠశాలలోనే చదివినట్లున్నారు.. కేంద్రంలో మోడీ.. రాష్ట్రంలో చంద్రబాబు పోటీపడి మరీ ఓట్ల గాలం వేస్తున్నారు. భారతీయ సమాజాన్ని.. విడకొట్టి మరీ వరాల జల్లులు కురిపిస్తున్నారు. ఇదంతా ఓట్ల కోసం సాగిస్తున్న వేట. మరి ఈ వేటలో ఫలితాలు ఏ విధంగా ఉండబోతున్నాయో మరో 4 నెలల్లో తేలిపోనుంది. ఎన్నికల బడ్జెట్లపై కోస్తా ఎన్‌కౌంటర్ ప్రత్యేక కథనం.

- ఓటరే లక్ష్యంగా కేటాయింపులు
- కేంద్రంలో మోడీ సర్కార్ తాయిలాల స్టంట్లు
- త్వరలో ఏపిలోను చంద్రబాబు ప్రభుత్వం బడ్జెట్ ఫీట్లు
- డ్వాక్రా మహిళల ఓట్ల కోసం వేట
- ప్రతి వ్యూహాలను రచిస్తున్న ప్రతిపక్షాలు
- ఖజానా వెక్కిరిస్తున్నా.. జోరుగా వరాల జల్లులు

కోస్తా ఎన్‌కౌంటర్, ప్రత్యేక ప్రతినిధి, రాజమహేంద్రవరం
ఐదేళ్ళ తరువాత.. సామాన్య ఓటరుకు మహారాజ గౌరవం లభిస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే.. ప్రభువులు అన్న మాయ లోకంలోకి తీసుకెళ్ళే నయవంచక ఘట్టానికి తెర లేచింది. ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే.. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలి. ఈ ప్రక్రియ విజయవంతం కావాలంటే ఓటరు మహాశయుడ్ని ప్రసన్నం చేసుకోవాలి. అతడి అమూల్యమైన ఓటును.. మాయ చేసో.. మోసం చేసో.. కైవసం చేసుకోవాలి. ఆరు నూరైనా.. ఓటరు ఓటు తమకే దక్కాలన్న పంతం అటు కేంద్ర ప్రభుత్వంలోను, ఇటు రాష్ట్ర ప్రభుత్వంలోను పెరుగుతోంది. అధికార దాహం.. పదవీ వ్యామోహం కట్టుదాటుతున్న వేళ ప్రభుత్వాలను నడిపే పాలకులు ఆర్థిక బడ్జెట్లను ఎన్నికల బడ్జెట్లుగా మార్చేస్తున్నారు. ఓటరే లక్ష్యంగా వరాల జల్లులు కురిపిస్తున్నారు. తమ పథకాలు 2019 ఎన్నికల్లో ఓట్ల వర్షం కురిపించి మరోసారి అధికారాన్ని కట్టబెడుతుందని బలంగా భావిస్తున్నారు. తాజాగ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్..త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న - మిగతా 2లో..

సీబీఐ నూతన డైరెక్టర్‌గా రిషి కుమార్ శుక్లా



దిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ నూతన డైరెక్టర్‌గా ఐపీఎస్ అధికారి రిషి కుమార్ శుక్లా నియమితుల య్యారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ శుక్లాను ఎంపిక చేసింది. శుక్లా నియామకాన్ని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది. శుక్లా రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. శుక్లా గతంలో మధ్య ప్రదేశ్ డీజీపీగా పనిచేశారు. శుక్లా 1983 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్. కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున ఖర్గే అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఆయన నియామకానికి ఆమోదం తెలిపింది. ఈ పోస్ట్‌కు 1984 బ్యాచ్‌కు చెందిన జావేద్ అహ్మద్, రజనీ కాంత్ మిశ్రా, ఎస్ఎస్ దేశ్వాల్ పేర్లు కూడా వినిపించాయి. శుక్లా రెండు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. వివాదాలతో కాస్త మసక బారిన సీబీఐకు పూర్వ వైభవాన్ని తీసుకురావడం ప్రస్తుతం ఆయన ముందున్న అతిపెద్ద సవాలు. దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థ(సీబీఐ)ను తాత్కాలిక డైరెక్టర్‌తో నడిపించడంపై శుక్రవారం సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే పూర్తి స్థాయి డైరెక్టర్‌ను నియమించాలని ఆదేశించింది. సీబీఐ మాజీ డైరెక్టర్ ఆలోక్ వర్మను కేంద్రం వేరే విభాగానికి బదిలీ చేయడంతో - మిగతా 2లో..

కేంద్ర సహకారంతోనే సాగుతున్న రాష్ట్రాభివృద్ధి



- అందుకే ఏపి ప్రభుత్వానికి 671 అవార్డులు
- కేంద్రం నుంచి ఒకపైసా రాలేదనడం దారుణం
- అన్ని వర్గాలు హర్షిస్తున్న కేంద్ర బడ్జెట్
- ఎమ్మెల్సీ సోము వీర్రాజు

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం ప్రతినిధి :
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఇతోధికంగా సహకారం అందిస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడం వల్లే 671 అవార్డులు వచ్చాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు. శనివారం క్వారీ ప్రాంతంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సోము వీర్రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు కేటాయించకపోతే ఇన్ని పథకాలు ఎలా అమలు చేయగలిగేవారని, అవార్డులు ఎలా పొందేవారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి గడ్కరీ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సమయంలో రూ. 3లక్షల కోట్లు కేటాయించారన్నారు. అలాగే ఎన్ఆర్ఇఇఎస్ పథకంలో రూ. 16వేల కోట్లను కేంద్రం కేటాయించిందన్నారు. రాష్ట్రంలో లక్షల కోట్ల రూపాయలతో పనులను చేపడుతూ కేంద్రం ఒక్కపైసా కూడా ఇవ్వలేదని అనడం దారుణమైన విషయమన్నారు. అగ్రవర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకు వస్తే దానిలో ఐదు శాతం కాపులకు ప్రకటించిన చంద్రబాబు ఆ పథకం కేంద్రానిదా? రాష్ట్రానిదా? ప్రకటించాలని డిమాండ్ చేసారు. తమ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను అన్ని వర్గాల ప్రజలు ఆమోదిస్తున్నారనడానికి వారి నుంచి వ్యక్తమవుతున్న హర్షాతిరేకాలే నిదర్శనమన్నారు. 2014ఎన్నికల మొదలుకొని అన్ని ఎన్నికలు ఈవిఎంల ద్వారా - మిగతా 2లో..



ఉమ్మడి ఎజెండాతోనే ఆంధ్రాకు న్యాయం

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ :
దేశ పార్లమెంటు చరిత్రలో అత్యంత అప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన సమైక్యాంధ్రప్రదేశ్ విభజన వల్ల ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా అన్యాయానికి గురైందని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ఉద్ఘాటించారు. అందుకే రాష్ట్రంలోని పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉమ్మడి ఎజెండాతో వచ్చే లోక్‌సభ ఏర్పడే నాటికైనా ముందుకు సాగేలా కార్యాచరణలతో పోరాటం చేస్తే ఆంధ్రాకు న్యాయం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. శనివారం రాజమండ్రి వైజంక్షన్ ఆనం రోటరీ హాలులో ఉండవల్లి మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు విభజన చట్టం ప్రకారం జరగాల్సిన న్యాయం, రావాల్సిన నిధులపై అన్ని రాజకీయ పక్షాలు ఏకం కావాల్సిన పరిస్థితి ఉన్నా దురదృష్టవశాత్తు సాధ్యం కాలేదన్నారు. రాష్ట్ర విభజన బిల్లుపై ఆనాడు 9072 సవరణ ప్రతిపాదనలు ఏపి, తెలంగాణాల నుంచి కేంద్రానికి వెళ్ళాయని, అసెంబ్లీలో కూడా విభజన బిల్లును తిరస్కరించారన్నారు. అయినప్పటికీ పార్లమెంటు తలుపులు మూసి తనతో సహా ఆనాడు - మిగతా 2లో..

రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పోరాడాలి
రాజ్యాంగ విరుద్ధంగా జరిగిన విభజన తీరుపై పవన్ కళ్యాణ్ ఆశ్చర్యం
మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్



టిడిపితోనే గిరిజనాబివృద్ధి సాధ్యం : మంత్రి యనమల

కోస్తా ఎన్ కౌంటర్, రంపచోడవరం ప్రతినిధి : రంపచోడవరం జూనియర్ కళాశాల మైదానంలో శనివారం నిర్వహించిన పేదరికంపై గెలుపు, చంద్రన్న పసుపు కుంకుమ చెక్కుల పంపిణీలో బాగం గా రంపచోడవరం నియోజక వర్గ స్దాయి లో రంపచోడవరం శాసన సభ్యురాలు వంతల రాజేశ్వరి అద్యక్షతన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, ఉప ముఖ్య మంత్రి చిన రాజప్ప హాజరయ్యారు. మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ గిరిజనుల అబివృద్ధి కోసం కట్టుబడి ఉందన్నారు. చంద్రన్న పసుపు కుంకుమ కింద ప్రతి డ్వాక్రా మహిళ కి పదివేలు మూడు దపాలు గా అందజేయడం జరుగుతుందన్నారు. పిబ్రవరి నెల రెండువేల ఐదువందలు , మార్చి నెలలో మూడువేల ఐదువందలు, ఏప్రియల్ లో నాలుగువేలు చోప్పున మోత్తం మూడు నెలల చెక్కులు ఈరోజే అందించడం జరుగుతుందన్నారు. మరో మంత్రి యనమల మాట్లాడుతూ ఏజన్సీ అబివృద్ధి కోసం ఆరువందల డెబ్బైనాలుగు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందని ఈ ఘనత స్దానిక ఎమ్యేల్యే వంతల రాజేశ్వరి కే దక్కుతుందన్నారు. గిరిజనుల అబివృద్ధి కోసం నాడు ఎన్ టి ఆర్, ఇప్పుడు చంద్రబాబు కృషి చేస్తున్నారని మళ్ళీ చంద్రబాబు నే ముఖ్యమంత్రిని చెయ్యవలసిన అవసరం ఉందన్నారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ప్రతి ఒక్క గిరిజనుడు - మిగతా 2లో..

3న ప్రధాని మోడీచే ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి

డిజిటల్ శంకుస్థాపన

కోస్తా ఎన్ కౌంటర్, యానాం :
యానాం నియోజకవర్గంలోని గిరియం పేట గ్రామంలో భారత ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి 3 వ తేది ఆదివారంప్రధాని మోడీచే డిజిటల్ శంకుస్థాపన నిర్వహిస్తున్నామని యానం ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరావు, ఉన్నత ,సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ వై.లక్ష్మినారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు వహిస్తారని, ముఖ్యఅతిధిగా ముఖ్య మంత్రి వి. నారాయణసామి పాల్గొంటారన్నారు. కేంద్ర మానవ వనరుల శాఖమంత్రి ప్రకాష్ జవదేకర్, కేంద్ర ఉన్నత విద్యాకార్యదర్శి రెడ్డి సుబ్రమణ్యం, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చేస్తారన్నారు.







చెప్పిందే చేస్తాం.. చేసేదే చెబుతాం : జిల్లా ఇన్‌చార్జి మంత్రి పత్తిపాటి

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వివిధ శాఖా మంత్రులు

కోస్తా ఎన్ కౌంటర్, ఆకివీడు : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని జిల్లా ఇన్చార్జి మంత్రి పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలోని పెదకాపవరం లో పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో వివిధ శాఖల మంత్రులు హాజరయ్యారు. ముందుగా కోట్లాది రూపాయలతో నిర్మించిన కళ్యాణ మండపాన్ని పత్తిపాటి పుల్లారావు వివిధ శాఖ మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో అనేక సంక్షేమ లను ప్రజలకు అందజేశామన్నారు. అలాగే డ్వాక్రా మహిళలకు పసుపు కుంకం పథకం కింద 10 వేల రూపాయలు ఇంట్లో సెల్ఫోన్ అందిస్తున్నామన్నారు. అభివృద్ధిని చూడలేక వైకాపా పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన ఆరోపించారు. పెదకాపవరం గ్రామంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, కళ్యాణమండపం, ప్రభుత్వ ఆసుపత్రి ,హై స్కూల్ బిల్డింగ్ ,సహకార సంఘ భవన నిర్మాణం, స్మశాన వాటిక అభివ ృద్ధి, అంగన్వాడీ భవనాలు, నూతన పంచాయతీ భవనం, డంపింగ్ పార్కు, ఎన్టీఆర్ సుజల ,కాపు కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ లోన్లు, ఎన్టీఆర్ భరోసా, ఎన్టీఆర్ హౌసింగ్, ఆదరణ పథకం, చంద్రన్న బీమా ముఖ్యమంత్రి సహాయ నిధులు, స్వచ్ఛభారత్లో భాగంగా టాయి లెట్స్ ఇలా కోట్లాది రూపాయలతో గ్రామాన్ని అభివ ృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ, మంత్రి జవహర్, ఎమ్మెల్యే శివరామరాజు, టిడిపి జిల్లా ప్రెసిడెంట్ - మిగతా 2లో..

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణకు ప్రధానోపాధ్యాయులు సదస్సు



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : మండలం ఇంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ (ఆర్ ఎమ్ ఎస్ ఎ) ద్వారా ఏర్పాటు చేసిన కరాటే తరగ తులు మండలంలో సరిగా జరగని కారణంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశమయ్యారు.మండల విద్యాశాఖ అధికారి గణేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9 తరగతి విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్, కరాటే శిక్షణ క్రమంగా జరగక పోవడానికి గల సంగతులు అడిగి తెలుసుకున్నారు. కరాటే నేర్పించే ఉపాధ్యాయులకు పాఠశాల ఉపాధ్యాయులకు సమన్వయ లోపం వలన ఈ దుస్థితి నెలకొందని తెలుసుకున్నామని తెలిపారు.దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ ప్రణాళిక రూపొందించి అన్ని పాఠశాలల్లో సంవత్సరానికి 30 సార్లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు సమావేశం



కోస్తా ఎన్‌కౌంటర్, వేలేరుపాడు : పట్టభద్రుల ఓటరు నమోదు కొరకు శనివారం స్థానిక తహశీల్దార్ పి రవి కుమార్ అధ్యక్షతన జరిగిన తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ ప్రతినిధులు,మండల విద్యశాఖాధికారి పాల్గొన్న సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ గతంలో 310 మంది పట్టభద్రులు ఓటు కొరకు దరఖాస్తు చేసుకున్నారని వారిలో 266 మంది పట్టభద్రుల కు ముసాయిదా జాబితాలో ఓటు హక్కు కల్పించటం జరిగినది.ఇంకను ఎవరైనా ముసాయిదా జాబితాలో నమోదు కానీ వారు ఫిబ్రవరి 10 వ తేదీ వరకు గడువు లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో నాయకులు, టీచర్స్ సభ్యులు, ఎం ఈ ఓ, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాముహిక గృహ ప్రవేశాలకు రంగం సిద్ధం

- 9న నియోజకవర్గంలో 1030 ఇళ్ళకు ప్రారంభంత్సోవాలు



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : పేదవాడి సొంతింటి కలలను సాకారం చేసిన వేళ ఆనందం లో పాలు పంచుకొనేందుకు ప్రభుత్వం సామూహిక గృహ ప్రవేశంలను వరుసగా ఐదవ సారి కూడా చేయడం జరుగుతుందని హౌసింగ్ ఇఇ ఆది సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శనివారం చీడిగ గ్రామంలో నిర్మాణంలో వున్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆదేశాలు ప్రకారం రూరల్ నియోజకవర్గం మొత్తం మీద 9తారీఖున 1030 ఇళ్ళకు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో ఇల్లు లేని నిరుపేదలకు పక్కా పట్టాలు ఇచ్చి గృహాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఒకేసారి ఇన్ని గృహాలు సామూహికంగా గృహప్రవేశం నిర్వహించడం రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఆయన అభివర్ణించారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండేందుకు పక్కా ఇంటిని నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు.మాజీ సర్పంచ్ పితాని అప్పన్న, ఏఇ శ్రీనివాస్, పి.జగన్నాధం, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

6,7,8 తేదిల్లో వాలీబాల్ పోటీలు



కోస్తాఎన్‌కౌంటర్, అమలాపురం : అమలాపురం నియోజకవర్గ పరిధి అల్లవరం మండలం గోడితిప్ప గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6,7,8 తేదిల్లో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. శనివారం వాలీబాల్ పోటీలకు సంబంధించిన కరపత్రాలను జనసేన నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శెట్టిబత్తుల రాజాబు, అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, అయితాబత్తుల వెంకటకృష్ణారావు, ఉండ్రు భగవాన్‌దాస్, జన సైనికులు పాల్గొన్నారు.

క్వారీ గోతులు పూడ్చని యాజమానులను అరెస్టు చేయాలి



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : రాజమండ్రి నగరంలో క్వారీ సెంటర్ వద్దగల క్వారీ గోతులను పూడ్చని క్వారీ యాజమానులను తక్షణమే అరెస్టు చేయాలని భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐ(ఎం) డిమాండ్ చేసింది. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ 90 యకరాలలో ఉన్న క్వారీ రాయిని తవ్వకుని వేలకోట్లు లాభాలు గడించిన కాంట్రాక్టర్లు ఇంకా 20 ఎకరాల గోతులను పూడ్చకుండా ఇప్పటి వరకూ 28 మంది చావుకు కారనమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేసారు. కోర్టు సైతం గోతులు పూడ్చేవరకూ చుట్టూ ప్రహరీ గోడ కట్టాలని చెప్పినా యాజమానులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. క్వారీ యజమానులను అరెస్టు చేయకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. కార్పోరేషన్ అధికారులు కలుగజేసుకుని వెంటనే క్వారీ గోతులను మూయించే విధంగా చర్యలు తీసుకోవాలని, క్వారీ యజమానులను వెంటనే అరెస్టు చేయాలని, క్వారీ గోతుల్లో పడి చనిపోయిన వారికి వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.ఎస్.మూర్తి, పార్టీ కార్యాలయ కార్యదర్శి ఐ.సుబ్రహ్మణ్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరావతికి ఆడపడుచుల చేయూత



కోస్తా ఎన్‌కౌంటర్, వేలేరుపాడు : ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజదాని నిర్మాణానికి రుద్రంకోట గ్రామ డ్వాక్రా సంగాల మహిళలు 20 వేల రూపాయలు శనివారం టిడిపి మండల అధ్యక్షుడు చీమల వెంకటేశ్వర్లు కు అందించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన మొక్కవోని ధైర్యంతో రాజదాని నిర్మాణం జరుపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. కృతజ్ఞతగా ముఖ్యమంత్రి సహాయ నిధికి రుద్రమకోట ద్వాక్రా సంఘం, దుర్గా సంగము,రమ్యశ్రీ సంగాము సభ్యులు,కండికట్టు కుమారి, సారె నాగమణి, శవిలి రమాదేవి, కొవ్వల లక్ష్మీ, సభ్యులు పది వేల చొప్పున 20 వేల రూపాయలు అందించారు.

ఎన్నికల మేనిఫెస్టోనా.. కేంద్ర బడ్జెట్టా



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : భారతదేశంలో ఇన్నాళ్లు ఎప్పుడూ లేనివిధంగా కేంద్ర సర్కార్ బడ్జెట్ విడుదల ఎన్నికల మేనిఫెస్టో లా వుందాని జనసేన పార్టీ కాకినాడ కోఆర్డినేటర్ పంతం నానాజీ ఎద్దేవా చేశారు. సామాన్యులకు ఏ మాత్రం న్యాయం జరిగేలా లేదని... బడ్జెట్ విధానం ఇది కాదని, కేవలం మూడు నెలలకు ఉపయోగపడే బడ్జెట్ను విడుదల చేసి ప్రధానిమోడీ చేతులు దులుపుకున్నారానిన్నారు. దేశానికి వెన్నుముక అయినా రైతును పూర్తిగా విస్మరించారన్నారు. దేశంలో కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారన్న విషయం మోడీకి తెలియకపోవడం బాధాకరమన్నారు. యువత భారతదేశ దిశ దశ అని చెబుతున్న మోడీ బడ్జెట్లో యువత కోసం ఏం చేశారని ప్రశ్నించారు. రాను రాను నిరుద్యోగ యువత పెరిగిపోతోందని వారికి ఉపాధి కల్పించే అంశాలు బడ్జెట్ లో ఎక్కడ కాన రాలేదన్నారు. సామాన్యులను ఆదుకునే అంశాలు ఎక్కడ లేవన్నారు. ఇటువంటి చౌకబారు బడ్జెట్ ఎప్పుడు చూడలేదు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో అంశాలను బడ్జెట్లో పెట్టడం సరికాదన్నారు. ఈ బడ్జెట్ను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఎన్ని'కల' బడ్జెట్లు

ఓట్‌ఆన్‌అకౌంట్ బడ్జెట్‌లు పూర్తిగా ఓటర్లను దృష్టిలో పెట్టుకునే తయారు చేస్తున్నవిగా ప్రచారం సాగుతోంది. ఇటీవల కేంద్రంలోని మోడీ సర్కార్ అగ్ర వర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్లు ప్రకటించింది. రాష్ట్రాల అభిప్రాయాలతోను.. విపక్షాల సలహాలను పక్కన బెట్టి మరీ ఏకపక్షంగా ఈ బిల్లును తెరపైకి తీసుకువచ్చింది. ఈ బిల్లు శరవేగంగా చట్టంగా మారడం గమనార్హం. ఇక ఆంధ్రప్రదేశ్‌లో కూడా టిడిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెబుతూనే ప్రజలను తమవైపు తిప్పుకునేందుకు రకరకాల జిమ్మిక్కులు చేస్తోంది. దీంట్లో భాగమే ఇటీవల డ్వాక్రా మహిళలకు పసుపు, కుంకుమ పేరుతో రూ. 20వేల వరకు దఫ,దఫాలుగా చెల్లించేందుకు రంగం సిద్ధం చేసింది. దీంతో ఏపిలో మహిళా ఓట్లను కొల్లగొట్టడమే లక్ష్యంగా అధికార తెలుగుదేశం దూకుడు ప్రదర్శిస్తోంది. కేంద్రం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మధ్యతరగతి వర్గాల ప్రజలతోపాటు మహిళలు, రైతులు, తదితర విభాగాలను దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు చేసింది. నాలుగున్నరేళ్ళపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సాధ్యం కాని ఈ కేటాయింపులు మూడ్నెళ్ళ ముందు మాత్రం ప్రకటించి..సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం మార్గాన్ని సుగమం చేసుకుంటున్నాయి. నాలుగున్నరేళ్ళ కాలంలో నియోజకవర్గం ముఖం కూడా చూడని నాయకులు ఆయా ప్రాంతాల్లోని వారితో మంతనాలు జరుపుతూ వారికి మేలు చేసేందుకే పుట్టినట్లు ప్రవర్తించడం గమనార్హం.

ఏపికి మరోసారి మొండిచేయి

ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరోసారి మొండి చేయి చూపింది. రాష్ట్ర విభజన హామీలతోపాటు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టుకు నిధులు తదితర అంశాల ఊసే లేకుండా మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కేవలం నాలుగు నెలలకు మాత్రమే పనికి వచ్చేలా కేంద్ర బడ్జెట్ ఉండడం దారుణం. ఎన్నికలకు ముందు ప్రవేశపెడుతున్న ఈ బడ్జెట్‌లు ప్రజలను తమవైపు తిప్పుకునేందుకే అన్నది జగమెరిగిన సత్యం. 2014లో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం అధికారాన్ని కైవసం చేసుకున్నాయి. రాష్ట్ర విభజన హామీలతోపాటు హైదరాబాదును కోల్పోయినందుకు బదులుగా ప్రకటించిన ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టుగా నిర్మాణం, అమరావతి నిర్మాణం తదితర అంశాలు నెరవేరతాయని సగటు ఆంధ్రుడు విశ్వసించాడు. కానీ సమైక్యాంధ్ర ఉద్యమంలో ఏవిధంగా రాజకీయనాయకులు ఆంధ్రులను వంచించారో అదే తరహాలో బిజెపి-టిడిపి ద్వయం నాలుగేళ్ళ పాటు అధికారంతో సంసారం చేసి..అన్ని విధాలుగా స్వలాభాన్ని మూట గట్టుకుని చివరికి ఎన్నికల వేళ కొత్త అవతారాలను ఎత్తాయి. విభజన హామీలు, ప్రత్యేక హోదా విషయాల్లో కేంద్రంలోని మోదీ సర్కారు ఏపిని దారుణంగా మోసం చేసిందని టిడిపి చెబుతుంటే..రాష్ట్రాభివృద్ధికి ఎన్నడూ లేనంతగా సహకారం అందిస్తున్నామంటూ బిజెపి చెప్పుకొస్తోంది. వీరిద్దరి మాటల్లో నిజం ఎంతో సామాన్య సీమాంధ్రుడికి అంతు పట్టని మిస్టరీగా మారింది. తాజా కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రానికి ఉన్న వివక్షత మరోసారి రుజువైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నాలుగేళ్ళపాటు అంటకాగిన తెలుగుదేశం మొదట్నించి రాష్ట్ర ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ ఎప్పుడో హోదా దక్కించుకోవడంతో పాటు అభివృద్ధి పథంలో మరింత దూకుడుగా ముందుకు సాగేదని మేధావులు, విద్యావంతులు భావిస్తున్నారు. బిజెపి, టిడిపిలకు లాలూచీ రాజకీయాలతో ప్రజలను మోసం చేయడమే తప్ప రాష్ట్రానికి కొత్తగా వొరిగిందేమి లేదన్న విమర్శలు విపక్షాలనుంచి వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్‌కు మరోసారి తీవ్ర అన్యాయమే జరిగింది. గతంలో బిజెపి, టిడిపిల మధ్య పొత్తు బాగున్న వేళ..ఏపిలో ఎక్కడ చంద్రబాబు, తెలుగుదేశాలకు పేరు వస్తుందోనన్న దుగ్ధతో బిజెపి ఏపికివ్వాల్సిన నిధులు, రాయితీలు ఇవ్వలేదనుకుంటే..ఇప్పుడేమో చంద్రబాబుతో వైరం కారణంగా బడ్జెట్‌తో సహా అన్ని విధాలుగా ఏపికి అన్యాయం చేసిందన్న వాదన వినిపిస్తోంది. మొత్తానికి టిడిపి,బిజెపిలు రాజకీయ స్నేహంతోను, వైరంతోను ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలుగా మోసం చేసారన్న విమర్శలు బలంగా ప్రజల్లో వినిపిస్తున్నాయి.

త్వరలో చంద్రన్న సినిమా

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈనెల 8వ తేదీన ఓట్‌ఆన్‌ఎకౌంట్ బడ్జెట్ రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో రంగం సిద్ధమైంది. విత్త మంత్రి యనమల రామకృష్ణుడు ఇప్పటికే ఎన్నికల బడ్జెట్‌కు కసరత్తు పూర్తి చేసి తుది మెరుగులు దిద్దుతున్నారు. రాష్ట్ర ప్రజలపై ఏస్థాయిలో వరాల జల్లు కురిపించనున్నారో మరి కొన్ని రోజుల్లో తేలిపోనుంది. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే పూర్తిగా నెరవేర్చలేదని చంద్రబాబుపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో దుమ్మెత్తి పోస్తున్న వేళ త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ ఏ విధంగా రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పుతుందో వేచి చూడాలి. ప్రజలు ఈ బడ్జెట్‌ల మాయాజాలాలకు లొంగినంతకాలం రాజకీయ నాయకుల ఆటలు సాగుతూనే ఉంటాయి. ప్రతీ ఐదేళ్ళకొకసారి మాత్రమే ఓటరుకు రాజయోగం..కానీ పెత్తనమంతా ఐదేళ్ళపాటు అధికారాన్ని చేజిక్కుంచుకున్న నాయక గణాలదే. అందుకే ఓటరును ప్రసన్నం చేసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత దైవాంశ సంభూతులుగా మారిపోతున్న మన నాయకులను నమ్మడం ఎంత వరకు సమంజసమో ఓటరు మహారాజులు ఆలోచించుకోవాలి.

పింఛన్ల పండగ



కోస్తాఎన్‌కౌంటర్, కడియం : కడియం మండలం లోని వేమగిరి కడియపు లంక కడియం గ్రామాలలోని నూతనంగా పెంచిన పెన్షన్ మహిళలకు పసుపు కుంకుమ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి లు విచ్చేసారు. ముందుగా వేమగిరి కడియపులంక గ్రామంలో పెంచిన పెన్షన్ ని వ ృద్ధులకు అందించారు అనంతరం కడియం వినాయకుడి గుడి వద్ద ఏర్పాటుచేసిన పెన్షన్ల పండగ కార్యక్రమానికి పాల్గొన్నారు ఈ సందర్భంగా బుచ్చయ్య మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్ రెండు వేల కోట్ల రూపాయలు ఉండే సమయంలోనే ఆనాటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామా రావు నెలకు 50 రూపాయలతో పింఛన్ పథకానికి నాంది పలికారన్నారు. కేంద్ర ప్రభుత్వం 400 రూపాయలు పింఛన్ అందిస్తుంటే, దాన్ని రెండు వందలకు చేసి 34 లక్షల మందికి కాంగ్రెస్ ప్రభుత్వం వారు ఇచ్చేవారన్నారు.200 రూపాయలను రెండు వేలకు చేసిన ఘనత మంత్రి నారా చంద్రబాబు నాయుడుదే నన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు తన 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని రంగరించి అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. . డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయం వారి కుటుంబాల్లో వెలుగు నింపుతుందని అర్హులైన పేదలందరికీ గ ృహాలు నిర్మించి ఇస్తామన్నారు. కాపు,బ్రాహ్మణ, మైనార్టీ, ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాల ఎదుగుదలకు అన్ని విధాల సహకరిస్తున్న మన్నారు. రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందాలంటే, మరొకసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ను గెలిపిస్తే పోలవరం, రాజధాని నిర్మాణాలు ఆటంకాలు లేకుండా పూర్తవుతాయన్నారు . అలాగే ట్రాక్టర్లకు ఆటోలకు పన్ను మినహాయింపు జరిగిందని అంగన్వాడి కార్యకర్తలకు జీతాలు పెంచడం జరిగిందని రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 94 లక్షల డ్వాక్రా సంఘాల కు ఉచితంగా సెల్ఫోన్లు ఇవ్వడం జరుగుతుందని డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ కింద పది వేల రూపాయల నగదు అందించడం జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా రైతులకు బీమా పంటకు భీమా రైతు మరణాలను తగ్గించడం జరిగిందని పేదలకు చంద్రన్న భీమా ద్వారా ప్రమాదవశాత్తు ఎవరికైనా మరణం సంభవిస్తే వారి కుటుంబాలకు భీమా అందించడం ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందని మండలంలోని బీసీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో నిర్మించడం జరిగిందని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని కడియపు లంకలో కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరుగుతుందని చెరువు పూడిక సుందరీకరణ కోసం 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని కాపులకి ఐదు శాతం రిజర్వేషన్ తెలుగుదేశం ప్రభుత్వం కల్పిస్తుందని బీసీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని ప్రతి గ్రామాలలో ఎల్ఈడీ లైట్లు పాఠశాల ప్రహరీలు పంచాయతీలు రుణమాఫీ వంటి మహత్తర కార్యక్రమాలు తెలుగుదేశం ప్రభుత్వం చేపడుతుందని విద్యార్థులకు వివిధ కమ్యూనిటీ ద్వారా విదేశీ విద్య అందించడం జరుగుతుందని అలాగే కడియపులంక అన్నా క్యాంటీన్ త్వరలో ప్రారంభించడం జరుగుతుంది ని అనంతరం డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ కింద పది వేల రూపాయల చెక్కులను అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వెలుగుబంటి సత్య వరప్రసాద్ కి వెలుగుబంటి యూత్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు పింఛన్ల పండగకు వచ్చిన ప్రతి ఒక్కరికి వైస్ ఎంపీపీ వెలుగుబంటి రఘురాం నాని ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. కడియపులంక సుమారు మూడువేల మందికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపి మార్గాన్ని కెత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని స్పెషల్ ఎలక్ట్రాల్ ఆఫీస్ ఎన్ సీతామహాలక్ష్మి కడియం మండలం స్పెషల్ ఆఫీసర్ సి హెచ్ బి వి ఎస్ చౌదరి ఎం డి ఓ కే రత్నకుమారి ఎమ్మార్వో కె రాజ్యలక్ష్మి వా రా రాము పాలపర్తి ప్రకాష్ కుమార్ బోడపాటి గోపి కింగ్ మోసెస్ ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

మండలంలో పోటెత్తిన వృద్ధులు



కోస్తా ఎన్ కౌంటర్, జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని లక్కవరం గ్రామం లో మహిళాలోకం,ముఖాలలో వెల్లివిరిసిన మకారానందం, మళ్ళీ చంద్రబాబే రావాలని నినాదం, పసుపు కుంకుమ మరియు పెంచిన పెన్షన్లు తో వారి ముఖాలలో కనిపించిన ఆనందోత్సాహం పసుపు కుంకుమ మరియు వ ృద్ధులు, వికలాంగులు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ప్రతి గ్రామంలో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి హాజరయిన ప్రతి అక్క, ప్రతి చెల్లి, ప్రతి తాత ప్రతి బామ్మ చంద్రన్న మా ఇంటి పెద్ద కొడుకు అంటూ మళ్ళీ ఆయనే రావాలి అంటూ ఆశీర్వాదాలు అందచేశారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ జెడ్ పి టి సి రామచంద్ర రావు మాట్లాడుతూ, అప్పుల్లో ఉన్న ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గార్కి మనమందరం తోడుగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కేంద్రం సహకరించకపోయిన, ఒక పక్క అభివ ృద్ధి మొరొకప్రక్క సంక్షేమం రెండింటిని రెండు కళ్ళుగా చేసుకుని అందరికీ సంక్షేమం అందించటమే ధ్యేయంగా, అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు, కీయ కార్ల పరిశ్రమ, హెూండా పరిశ్రమ, అశోక్ లెలాండ్, సెల్ఫోన్ కంపెనీలు, అందరికి స్మార్ట్ఫోన్లు, కార్పొరేషన్ ద్వారా నిధులు, ఇంత పెద్ద యెత్తున చేస్తున్న అభివ ృద్ధి కొనసాగలంటే మరల ఇంకొక్కసారి చంద్రన్న ముఖ్యమంత్రి కావాలని కోరారు అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షుడు గద్దె బాబి మాట్లాడుతూ ఇప్పటివరకు లక్కవరం గ్రామం లో 800 వందల పెన్షన్లు ఇచ్చారని అంతేకాకుండా జన్మభూమి లో పెట్టుకున్న కొత్త పెన్షన్లు 140 ఇచ్చారని ఇవ్వడమే కాకుండా రెండు వేల రూపాయల పెన్షన్ పెంచి జనవరి నెల తో కలిపి మూడు వంతులు ఇచ్చారంటే అంత గొప్ప మనిషి మన నారా చంద్రబాబునాయుడు గారు అని అన్నారు ఈ సభను ఉద్దేశించి జెడ్పిటిసి మాట్లాడుతూ వక్ర మహిళలకు పదివేల రూపాయలు మూడు విడతలుగా ఇచ్చిన చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలిపారు ఎం పి టి సి వందనపు పర్వత వర్ధిని మాట్లాడుతూ పసుపు కుంకుమ తో పాటుగా స్వీట్ హాట్ ఇచ్చి తెలుగింటి ఆడపడుచులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రటరీ రామిరెడ్డి రామాంజనేయులు చిక్కాల ఆంజనేయులు ఆరు గొల్లు బజారు దండే గాంధీ దుర్గా రెడ్డి సిబిఎన్ ఆర్మీ జిల్లా సెక్రెటరీ గోలి అనిల్ కొదమ వెంకటేశ్వరరావు గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాంప్రసాద్ ఎంపీడీవో శ్రీదేవి ఎం పి టి సి సావిత్రి నాయకులు కార్యకర్తలు మండల వెలుగు ఆఫీస్ కు డిపార్ట్మెంట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముంబాయి ఆలిండియా క్లాసికల్ డ్యాన్స్ ఫెస్టివల్‌కు నృత్యకారుడు ప్రసాద్‌కు ఆహ్వానం



కోస్తాఎన్‌కౌంటర్, సామర్లకోట : మహారాష్ట్రలోని ముంబాయిలో ఈ నెల 5వ తేదీ మంగళవారం జరగనున్న ఆలిండియా క్లాసికల్ డ్యాన్స్ పెస్టీవల్-2019లో పాల్గోమని తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు చెందిన ప్రముఖ కూచిపూడి నృత్యకారుడు అలమండ ప్రసాద్‌కు నిర్వాహకులనుండి ఆహ్వానం అందింది. నేషనల్ క్లాసికల్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ముంబాయిలోని దాదర్‌లో మైసూర్ అసోసియేషన్ ఆడిటోరియంలో ఈ పెస్టీవల్ నిర్వహిస్తుండగా, నిర్వాహకులు తనకు ఆహ్వానం పంపినట్లు నృత్యకారుడు ప్రసాద్ శనివారం విలేఖరులకు చెప్పారు. ఇప్పటికే కూచిపూడి నృత్యకారుడు ప్రసాద్ దేశ విదేశాల్లో అంతర్జాతీయంగా ప్రఖ్యాతమైన వేదికలపై నృత్య ప్రదర్శనలు ఇస్తూ అనేక అవార్డులు, రివార్డులు పొందుతున్న విషయం విధితమే. ఈ నేపధ్యంలో ముంబాయిలో నేషనల్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆలిండియా క్లాసికల్ డ్యాన్స్ పెస్టీవల్‌కు తనకు ఆహ్వానం అందడం ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆలిండియా క్లాసికల్ డ్యాన్స్ పెస్టీవల్‌కు ఆహ్వానం అందుకున్న నృత్యకారుడు ప్రసాద్‌ను అభినందించిన వారిలోరాష్ట్ర ఉప ముఖ్యమంత్రిహోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మన్యం పద్మావతిచంద్రరావు, వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్ (విన్ని), సీనియర్ కళాకారులు,నవలా రచయిత అంబటి అప్పారావు, కంచి మహాసంస్థానం చైర్మన్ (బ్రహ్మశ్రీ చంద్రశేఖర చింతామణి గణపతిశాస్త్రి, భారత మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గౌరకపూడి చిన్నయ్యదొర, కృష్ణరు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అడబాల కుమారస్వామి, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చిత్తులూరి వీర్రాజు (రాజా), రోటరీ క్లబ్ నాయకుడు అంబటి సుబ్రహ్మణ్యం, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు సింగవరపు సాయిబాబు, మలిశెట్టిభద్రరావు సోదరులు, వీరభద్రాజ్యోతిషాలయం నిర్వాహకులు చీమలకొండ వీరభద్రప్రసాద్ (అస్ట్రో ప్రసాద్) తదితరులున్నారు.

సీబీఐ నూతన డైరెక్టర్‌గా రిషి కుమార్ శుక్లా

జనవరి 10 నుంచి ఆ పోస్ట్ ఖాళీగానే ఉంటుంది. ఆలోక్ వర్మ, జాయింట్ డైరెక్టర్ రాకేశ్ అస్థానా మధ్య వివాదం జరగడంతో కేంద్రం కలగజేసుకొని వారిద్దరిని సెలవుపై పంపించింది. అనంతరం సుప్రీం జోక్యంతో ఏర్పడిన సెలక్షన్ కమిటీ ఆలోక్ వర్మను ఫైర్ విభాగానికి డీజీగా బదిలీ చేసింది. ఆ బాధ్యతలు స్వీకరించడం ఇష్టం లేని ఆలోక్ తన సర్వీసెస్‌కు రాజీనామా చేశారు.

ఉమ్మడి ఎజెండాతోనే ఆంధ్రాకు న్యాయం

విభజనను వ్యతిరేకించిన ఎంపీలను సభ నుంచి బహిష్కరించి రాష్ట్రాన్ని విభజించారన్నారు. అప్పటి నుంచి రాష్ట్రానికి జరిగిన అన్యాయం, చట్టవిరుద్ధ విభజనపై గళమెత్తాలని గడిచిన ఐదేళ్ళుగా ఎన్నిసార్లు మొత్తుకున్నా ప్రజా ప్రతినిధులు ఏ ఒక్కరూ సక్రమంగా స్పందించలేదన్నారు. కనీసం ఎన్నికల అనంతరం ఏర్పడబోయే లోక్‌సభలోనైనా ఏపికి జరిగిన అన్యాయంపై దృష్టి పెడతారన్న ఉద్ధేశ్యంతో జనవరి 29న విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ సమావేశాన్ని నిర్వహించామన్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని న్యాయసంబంధిత అంశాలపై మాట్లాడారన్నారు. ఇదే సమావేశానికి హాజరైన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆనాడు లోక్‌సభలో జరిగిన ఘటనలు, లోక్‌సభ ప్రొసీడింగ్స్ పుస్తకం చదివి ఆశ్చర్య పోయారన్నారు. ఇప్పటికే లోక్‌సభలో ఏపికి జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రజాప్రతినిధులు ప్రశ్నించి ఉంటే కాంగ్రెస్, బిజెపిల మధ్య మాటల యుద్ధం జరిగి ఇదే విషయం దేశానికి అంతా తెలిసి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి లోక్‌సభలో ప్రశ్నించడంపై మాట్లాడినా ఎందుకో ఆపార్టీ ఎంపీలు అంతగా సరైన రీతిలో లోక్‌సభలో వ్యవహరించలేదన్నారు. రాష్ట్ర విభజనపై సుప్రీంకోర్టులో వేసిన కేసుకు సంబంధించి ఇప్పటికీ వాయిదాలకు హాజరవుతున్నానని కనీసం ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ దాఖలు చేసి ఉంటే బాగుండేదని ఉండవల్లి పేర్కొన్నారు. లోక్‌సభలో సరైన రీతిలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా రాష్ట్రానికి అన్యాయం జరిగిందని పదేపదే చెప్పడం వల్ల ఏం ప్రయోజనం ఉందన్నారు. ఈ సమావేశంలో పొడిపిరెడ్డి అచ్యుత దేశాయ్, అల్లుబాబి, బండారు మధు, పసుపులేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సహకారంతోనే సాగుతున్న రాష్ట్రాభివృద్ధి

జరిగాయన్న విషయాన్ని మరిచిపోయి కొత్తగా బ్యాలెట్లు కావాలంటూ రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన పలు ఎన్నికల్లో ఇతర పార్టీలు అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తించాలన్నారు. చంద్రబాబు కాంగ్రెస్ పార్టీకి గులాంగా మారి బిజెపిపై నిందలు వేయడం వాస్తవం కాదా అని నిలదీసారు. ఈ సమావేశంలో బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గరిమెళ్ళ చిట్టిబాబు, రేలంగి శ్రీదేవి, అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల రామకృష్ణారావు, తంగెళ్ళ పద్మావతి, వీరావీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే గిరిజనాబివృద్ధి సాధ్యం : మంత్రి యనమల

జీవితం లో పైకి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పేదరికం పై గెలుపు ఉపకరణాలు , పసుపు కుంకుమ చెక్కులను లబ్ది దారులకు మంత్రులు, కలెక్టర్, ఎమ్మెల్యేలతో కలిసి అందజేశారు. వివిధ అబివృద్ధి పదకాలకు సంబందించి శిలా ఫలకాలను ప్రారంబించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన పోటో ఎగ్జిబిషన్ మంత్రులు తిలకించారు. అనంతరం మారేడుమిల్లిలో పర్యాటక శాఖ తొమ్మిది కోట్ల రూపాయలతో నిర్మించిన ఎకో టూరిజం అతిధి గృహాలను మంత్రులు ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్, ఐటిడిఏ పిఒలు నిశాంత్ కుమార్, అబిషిక్త్ కిషోర్ మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వర్రావు, చిన్నం బాబురమేష్, ప్రజా ప్రతినిదులు , అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో హజరయ్యారు.

చెప్పిందే చేస్తాం.. చేసేదే చెబుతాం : జిల్లా ఇన్చార్జి పత్తిపాటి





తోట సీతామహాలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, వైస్ చైర్మన్ మన్నే లలితాదేవి, డిసిసిబి చైర్మన్ రత్నం, రఘు రామకృష్ణం రాజు, మండల నీటి సంఘం అధ్యక్షులు తోట ఏడుకొండలు, ఎంపీపీ వాణి, తెలుగు టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు ఏసిగా పదోన్నతి

కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం కల్చరల్ : రాజమహేంద్రవరం డివిజన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కె.విజయలక్ష్మికి సహాయ కమిషనర్‌గా పదోన్నతి లభించింది. శుక్రవారం ఈ మేరకు కమిషనర్ పద్మ నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రాజమండ్రి డివిజన్‌లోని 6ఎ, బి, సి దేవాలయాల కార్యనిర్వహణాధికారులు, సహాయ కమిషనర్ కార్యాలయం సిబ్బంది, ఆర్‌జెడి కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. అభినందించిన వారిలో దేవాదాయ శాఖ తనిఖీదారు చల్లా బాబూరావు నాయుడు, ఇవోలు వసంతలక్ష్మి, జి.శ్రీనివాసులు తదితరులు ఉన్నారు. అయితే ఈమెకు ఏ ఆలయంలో పోస్టింగ్ ఇచ్చినది ఇంకా తెలియరాలేదు.

శాశ్వత అన్నదానానికి రూ 51 వేలు విరాళం



కోస్తా ఎన్ కౌంటర్, కపిలేశ్వరపురం : అంగరలో వేంచేసిన శ్రీ అలివేలుమంగా, గోదాదేవి సమేత శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాశ్వత అన్నదానానికి ఓ దాత రూ 51 వేలు విరాళముగా ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన పెద్దిం సెట్టి నాగేశ్వరరావు పల్లాలమ్మ దంపతులు, కుమారుడు వెంకటేశ్వరరావు పద్మావతి దంపతులు ఈ విరాళాన్ని దేవస్థానానికి అందజేశారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .వీరిని ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి రామస్వామి ,ఆలయ ప్రధాన అర్చకులు బాల బాలాజీ ఆచార్యులు ,కమిటీ సభ్యులు, దాత కుటుంబ సభ్యులు సూర్య నారాయణ, వీర వెంకట నాగ దుర్గ అమ్మాజీ, నాగేశ్వరరావు, పద్మ పల్లవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రెండు లారీలు సీజ్



కోస్తా ఎన్ కౌంటర్, కొత్తపేట : కొత్తపేట మండలం పరిధిలో శుక్రవారం నాడు 5యూనిట్ ల లారీలలో అక్రమంగా ఇసుక తరలించడమే కాకుండా వాటికి ఏవిధమైన బిల్లులు లేక పోవడంతో కొత్తపేట బోడిపాలెం వంతెన వద్ద రెండు లారీలను ఎస్సై పి దొరరాజు మరియు వారి బృందం సీజ్ చేశారు.

పింఛన్ల పండుగ



కోస్తా ఎన్‌కౌంటర్, కరప : పింఛన్ల పండుగలా మండలంలో ఆనందోత్సాహాల మధ్య ప్రారంభమైంది. మండలంలోని 23 గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్లు పంపిణీ ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ రావు, ఎండిఓ నోరి రామశాస్త్రి, తాసిల్దారు శ్రీదేవి పర్యవేక్షించారు. కరప పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఉదయం అల్పాహారాన్ని మధ్యాహ్నం భోజనాన్ని, అందజేయడం జరిగింది. అల్పాహారాన్ని బ్రాహ్మణ కార్పొరేషన్ డి ఎల్ వో డీ హెచ్ వి సాంబశివరావు సమకూర్చగా మధ్యాహ్న భోజనాన్ని దాతలు సమకూర్చారు. దాతలు రామకృష్ణ, రమేష్ భోజనాలు పెట్టారు. ఇక అధికారులతో పాటు ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ క్యాడర్ దగ్గరుండి పింఛన్లు పంపిణీ జరిపింది. మండలంలోని 23 గ్రామాలు లో 9621 మంది లబ్దిదారులకు రూ 2,91,66,526 అందజేసినట్లు ఎండిఓ కామశాస్త్రి వెల్లడించారు. పార్టీ నాయకులు ఎం ఏ స్వామి ,గుబ్బల ప్రసాద్, రమణ, ఎంపీపీ శ్రీనివాసరావు, జడ్పిటిసి సింహాద్రి లతోపాటు ఆయా గ్రామాల నాయకులు పంపిణీకి సహకారం అందించారు.పేపకాటలపాలెం లో మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు సహకారం అందించారు. పూర్తిగా పండుగ వాతావరణంలో ఈ ఫించన్ల పంపిణీ జరిగింది. చంద్రబాబు నాయుడు తమ కుటుంబంలో ఆనందం నింపాడని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

కనుల విందుగా
పసుపు కుంకుమ, పింఛన్ల పండుగ



కోస్తాఎన్‌కౌంటర్, భీమవరం : భీమవరం పట్టణంలో శనివారం పసుపు కుంకుమ - పింఛన్ల పండుగ - ఎన్టీఆర్ భరోసా రెట్టింపు పింఛన్లు, డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ పంపిణి కార్యక్రమము ఉదయం 9 గంటలకు భీమవరం పట్టణలో 3 వార్డు, కళాభవన్ వీధి వద్దగల మున్సిపల్ స్కూల్ ప్రారంభమై అంతరం 1 వార్డు నుండి 13 వార్డు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎం.ల్.ఏ శ్రీ పులపర్తి రామాంజనేయులు,మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రత్యేక కార్యమాలు ప్రవేశ పెట్టే అందరి మహిళలకు ఒక అన్నగా ఉండి అందరి కష్టాలు తెలుసుకొని అందరిలో సంతోషాలు చూడాలని ఈ కార్యక్రమాలు నిర్వహించారు మన చంద్రబాబు నాయుడు రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మనకు చేపడతారని మళ్లీ తెలుగుదేశ ప్రభుత్వాన్ని సాధిద్దామని ఆయన అన్నారు ఈకార్యక్రమములో భీమవరం ఎం.ల్.ఏ పులపర్తి రామాంజనేయులు, మున్సపిల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు, ఎపిఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ మెంటే పార్థసారధి, ఏపీ అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గాదిరాజు సత్యనారాయణరాజు, వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనాయణరాజురాజు, గవర్నమెంట్ హాస్పటల్ చైర్మన్ మామిడిశెట్టి ప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్లు ఇందుకూరి రామలింగారాజు, కోళ్ల నాగేస్వరరావు, ముఖ్య నాయకులు, పార్టీ ప్రజాప్రతినిదులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోదీది నీతివంతమైన పాలన.. చంద్రబాబుది అవినీతి పాలన

- కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం - రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై పోరాటం చేస్తాం - బిజెపి రాష్ట్ర నాయకుడు క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్

కోస్తా ఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం సిటీ

కేంద్రంలో ప్రధాని మోదీ నీతి వంతమైన పాలనతో అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతి పాలనతో ప్రజలను వంచిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకుడు క్షత్రియ బాల సుబ్రహ్మణ్యసింగ్ పేర్కొన్నారు. శనివారం రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపైనా పోరాటం చేస్తామన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలు, రైతులు, రక్షణ రంగం మొదలుకొని అన్ని రంగాలకు న్యాయం చేసేలా కేంద్ర తాత్కాలిక ఆర్థిక మంత్రి పీయుష్ గోయల్ బడ్జెట్‌ను తయారు చేసి ప్రవేశపెట్టారన్నారు. ఈ బడ్జెట్ మోదీ దిశానిర్దేశంలో జనరంజకంగా తయారుచేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ప్రజాక్షేత్రంలో నిలదీసేందుకు 4న శ్రీకాకుళం నుంచి



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మి నారాయణ బస్సు యాత్రను ప్రారంభిస్తున్నారన్నారు. ఈ యాత్రను బిజెపి జాతీయ అమిత్ షా ప్రారంభిస్తారని ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, మాధవ్, ఎంపీ జివిఎల్ నరసింహరావులు పాల్గొంటారన్నారు. వారి ఆదేశాల మేరకు తామంతా పని చేస్తామన్నారు. ఈనెల 3 నుంచి నగరంలో నాకుటుంబం-నాబిజెపి నినాదంతో కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామన్నారు. 10న గుంటూరులో జరిగే మోదీ బహిరంగ సభకు భారీగా తరలి వెళ్తామన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలోను విస్తృతంగా పర్యటించి బిజెపి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పార్టీ పట్ల నిబద్ధతతో పని చేసే తమ మధ్య చిన్నచిన్న విభేదాలున్నప్పటికీ పార్టీయే తమకు ముఖ్యమన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల్లో బిజెపిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈసమావేశంలో ఎన్ఎస్ఎస్ చంద్రశేఖర్,మట్టాడి చిన్ని, కె తమ్మాజీ, తమ్మన వెంకట్రావు, కృష్ణాజీ, గులిపల్లి వెంకటరమణ, కారుమూరి సురేష్, హీరాచంద్‌జైన్, సుదర్శన్, డోనేపూడి రుక్మంగధరావు, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ద్వారానే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యం

కోస్తా ఎన్ కౌంటర్, కపిలేశ్వరపురం : సీఎం చంద్రబాబు తోనే రాష్ట్రంలో సుస్థిర పాలన సాధ్యమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు .చంద్రన్న వరాల సంబరాలు కార్యక్రమంలో భాగంగా శనివారం వెదురుమూ డి గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణములో జరిగిన మహిళలకు పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ కింద రూ 10 వేలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పంపిణీ చేసే పింఛన్లు రెట్టింపు చేసి చేయూత నివ్వడం హర్షదాయకమన్నారు. బడుగు ,బలహీన, పేద వర్గాల మీద టిడిపి



ప్రభుత్వానికి ఉన్న ప్రేమ దీని ద్వారా తెలుస్తుందన్నారు రాష్ట్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పడుతున్న తపన ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు, చంద్రన్న బాట కింద గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించినట్లు ఆయన తెలిపారు .ప్రతి పక్ష పార్టీ నాయకుడు వైయస్సార్ జగన్మోహన్ రెడ్డి టిడిపి ప్రభు



త్వంపై ప్రచారం చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టాలన్నారు. రాష్ట్రం లో బడ్జెట్ లో ఉన్న ఒకపక్క రాష్ట్ర అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబు శ్రమను గుర్తించాలని, త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కపిలేశ్వరపురంలో నిర్వహించిన పింఛన్లు పసుపు కుంకుమ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట రాంబాబు, మాజీ సర్పంచ్ ముని ప్రసాద్‌తో పాటు పలువురు టిడిపి నాయకులు, మహిళలు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం చెక్కులు పింఛన్లు పంపిణీ చేసి భోజనాలు పెట్టారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు .కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు జుత్తు గ సూర్య వతి, ఎంపీటీసీ సభ్యురాలు చుండ్రు సత్యవతి గేదెల నాగలక్ష్మి ,మాజీ సర్పంచ్ నాగమణి ,టిడిపి అధ్యక్షుడు బోనం శ్రీనివాసు, మండల ప్రత్యేక అధికారి టీవీ సత్యనారాయణ, ఎంపీడీవో అబ్రహం లింకన్, తహసీల్దార్ సత్యనారాయణ, ఏ పి ఎం సన్ని బాబు తో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

కోస్తా ఎన్ కౌంటర్, జీలుగుమిల్లి : పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు మొడియం శ్రీనివాసరావు అన్నారు. జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్ నందు శనివారం ఏర్పాటు చేసిన పసుపు కుంకుమ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోడియం పాల్గొన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులకు పసుపు కుంకుమ 2వ విడతగా ఒక్కో సభ్యురాలికి రూ10వేల సాయాన్ని ఫిబ్రవరి 2న రూ2,500, మార్చి 5న రూ3,500, ఏప్రిల్ 5న రూ4000లకు సంబంధించిన చెక్కులను అందించారు. అలాగే 409 మంది లబ్ధిదారులకు రెట్టింపు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటి ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆయనకున్న 40 ఏళ్ల రాజకీయ అనుభవం వల్లే సాధ్యం అవుతుందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంఘటితంగా అందరూ కలిసి చంద్రబాబుని గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం చంద్రన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సిరివారిగూడెం గ్రామానికి చెందిన 60మంది గిరిజన మహిళలు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో జడ్పిటిసి బాసిన రాజాబాబు, ఎంపీపీ చిర్రి విజయలక్ష్మి, టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు ఉండవల్లి సోమసుందరం, వైస్ఎంపీపీ గూడపాటి అరుణ్ కుమార్, సుంకవల్లి సాయి, గన్నమని బాలరాజు, కలగర శ్రీను, చిర్రి



వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ విప్పర్తి అన్నపాలిన, వెలుగు ఏపిఎం నరసింహారావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల 'రెట్టింపు' ఉత్సాహం



కోస్తా ఎన్ కౌంటర్, సర్పవరం : వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లులను పెంచాడంతో పండగ గా ఒక్క చోటే జరుపుకోవాడం ఆనందం గా వుందాని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి తెలిపారు.శనివారం నాడు రమణయ్య పేట స్పందన ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో వంద శాతం పెంచిన పింఛన్లను, డ్వాక్రా సంఘాలకు 10000 రుణమాఫీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించారు. నేమా%శీ% గ్రామం నుంచి ప్రారంభమైన పింఛన్ల జాతర పండూరు, పి వెంకటాపురం, పెనుమర్తి, తమ్మవరం, రమణ పేట గ్రామాలలో జరిగిందాన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళలకు ఉన్నత స్థానం కల్పించే విధంగా కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, హిజ్రాలకు 100% పెన్షన్లను పెంచారన్నారు. అంతేకాకుండా మహిళలకు పసుపు కుంకుమ కింద డ్వాక్రా మహిళలకు పదివేల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి మూడు చెక్కులను మహిళలకు ఇదే రోజు అందించడం జరుగుతుందన్నారు. మూడు చెక్కులు కూడా మహిళలకు శుభప్రదమైన శుక్రవారం నాడు మూడు నెలలకు అందించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 8, మార్చి 8. ఏప్రిల్ 5 వ తేదీన మూడు చెక్కుల కు సంబంధించిన డబ్బులు తీసుకోవచ్చు అన్నారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఈ సంఘటన ఒక ఉదాహరణగా నిలుస్తుందన్నారు. ఇప్పటికైనా మహిళను గుర్తించిన ప్రభుత్వానికి మహిళలు అండగా ఉండి గద్దెనెక్కించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంపరమార్కెట్ కమిటీ చైర్మన్ కర్రీ వెంకట రాజు, జెడ్ పి టి సి కాకరపల్లి సత్యవతి చలపతి, కో ఆప్షన్ సభ్యులు మొట్ట ప్రకాష్ గౌడ్, జాయింట్ కలెక్టర్ జ్యోతి, ఎంపీపీ పుల్ల సుధా చందు, వైస్ ఎంపీపీ కర్రి గోపాలకృష్ణ, రాందేవ్ సీతయ్య దొర, తెలుగుదేశం నాయకులు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పసుపు కుంకుమ, పింఛన్ల చెక్కులు పంపిణీ

కోస్తా ఎన్ కౌంటర్, కొత్తపేట : రావులపాలెం గ్రామ పంచాయతీ పార్క్ వద్ద ప్రత్యేక అధికారిణి పి జగదంబ అధ్యక్షతనతో రెట్టింపు పింఛన్లు మరియు డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ శనివారంనాడు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అధితిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఇంచార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా రెట్టింపు ఫించన్ తోపాటు పసుపు కుంకుమ చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేశారు ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నా రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు ఆడపడుచులు పసుపు కుంకుమ కింద మూడు విడతల్లో చెక్కులు పంపిణీ కార్యక్రమంలో సందర్భంగా మొదట విడతగా2500 రూపాయిలు చెక్కులు రూపంలో అందిస్తున్నామన్నారు అలాగే వృద్ధులు వింతతువు లకు దివ్యా0గులు కు రెట్టింపు పింఛన్లు పంపిణీ







200రూపాయిలు ఉండే పింఛన్లు 1000 చేసి మళ్ళీ ఈనాడు అదే పింఛన్లును 2000రూపాయలుకు ఐదు రెట్లు నుండి పది ఇంతలు పెంచి వారికి అందిస్తున్నాము పేద ప్రజలకు అండగా చంద్రన్న కానుకని అన్ని వర్గాలకు మేలు చేసేది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయన నిరంతరం కృషి చూస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీడీపి కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరరావు డిసిఎమ్మెస్ చైర్మన్ కెవి



సత్యనారాయణ రెడ్డి స్థానిక తహాశీల్దార్ జి వెంకటేశ్వరరాజు పత్యేక అధికారి ఎమ్ శేషగిరిరావు గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ గుత్తుల పట్టాభిరామా రావు కుడుపూడి శ్రీనివాస్ ఎంపీపీ రెడ్డి అనంతకుమారి జడ్పీటీసీ ధరణాల రామకృష్ణ ప్రజాప్రతినిధులు ఎంపిటిసిలు మాజీ సర్పంచులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు ఈ యొక్క సమావేశంలో పింఛన్ దారులుకు పత్యేక విందును ఏర్పాట్లు చేశారు.

హోదాపై బాబు పోరాటం.. చిత్తశుద్ధి లేని శివపూజ

అనపర్తి నియోజకవర్గం వైసిపి కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



కోస్తాఎన్‌కౌంటర్, అనపర్తి : ప్రత్యేక హోదాపై తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బాబు చేస్తున్న పోరాటం చిత్తశుద్ధి లేని శివ పూజ సామెతను గుర్తుకు తెస్తుందని అనపర్తి నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు . అనపర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కావాలని విభజన చట్టంలో హామీలు అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ బంద్లు ధర్నాలు దీక్షలు చేయడం చిత్తశుద్ధి లేని శివ పూజలు సామెతను గుర్తుకు తెస్తున్నాయని, నాడు ప్యాకేజీకి అంగీకరించి అసెంబ్లీలో కేంద్ర ప్రభుత్వము ను అభినందిస్తూ తీర్మానం చేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా నినాదాన్ని ప్రజల ఆకాంక్షను అసెంబ్లీ సాక్షిగా బాబు సమాధి చేశారని , కేవలం వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక హెూదా కోసం చంద్రబాబు గారు శ్రమిస్తున్నటు నటిస్తున్నారనికేవలం హెూదా విషయంలో తెలుగుదేశం పార్టీ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నాలు తప్పా ఏపీకి ప్రత్యేక హెూదా సాధించాలనే తపన తెలుగుదేశం పార్టీ నేతలకు లేదని, 2014 ఎన్నికల తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన 3 సంవత్సరాల తర్వాత చంద్రబాబు గారికి ఏపీ ప్రత్యేక హెూదా గుర్తుకు వచ్చిందని ముందు లోనే అఖిలపక్షం ఏర్పాటు చేసి సమైక్యంగా పోరాడి ఉంటే ఈ పాటికి తప్పక హెూదా సాధించి ఉండేవాళ్లమని అయితే కేంద్రంలో బీజేపీతో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ప్రధానికి భయపడి, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, ఈనాటి వరకు ప్రత్యేక హెూదా నినాదం సజీవంగా ఉంది అంటే దానికి కారణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ చేసిన పోరాటం కారణమని, హెూదా కోసం తమ పదవులను తృణప్రాయంగా తమ పదవులు వదులుకున్న వైఎస్సార్ సిపి పార్లమెంట్ సభ్యులు అభినందనీయులు అని, వచ్చే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రభుత్వం ఏర్పడటం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించడం తథ్యం అని డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి పునరుద్ఘాటించారు.

పసుపు కుంకుమలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం

కోస్తా ఎన్ కౌంటర్, అంబాజీపేట : మరో మూడు నెలల్లో రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకు చంద్రబాబు ప్రభుత్వం సర్వం సన్నద్ధమైంది . దీనిలో భాగంగానే డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ పేరుతోనూ వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పెంపుతోను చంద్రన్న వరాల జల్లులు కురిపిస్తూ ఎన్నికల ప్రచారానికి తెరలేపింది . అంబాజీపేట మార్కెట్ యార్డులో శనివారం పసుపు కుంకుమ, వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమం అంతా అట్టహాసంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యుడు పులపర్తి నారాయణమూర్తి మాట్లాడుతూ 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు . డ్వాక్రా రైతు రుణమాఫీలు పూర్తిగా మాఫీ అయ్యాయన్నారు . ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ సక్రమంగా అందుతున్నాయన్నారు .గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరూ లంచగొండి లేనని ధ్వజమెత్తారు .రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే అన్నారు .డ్వాక్రా మహిళలకు పసుపు కుంకుమ పథకం ద్వారా చెక్కులను అందజేశారు .వృద్ధాప్య పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు .మళ్లీ చంద్రబాబుకే ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే డ్వాక్రా మహిళలతో జేజేలు పలికించారు . తొలుత ఎంపిపి దాసరి వీరవెంకట సత్యనారాయణ జడ్పిటిసి సభ్యులు బొంతు పెదబాబు లతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వాన్ని బలపరచాలని అలాగే మళ్లీ పులపర్తి నారాయణమూర్తికి ఓటు వేసి గెలిపించాలని ఊకదంపుడు ప్రసంగాలతో ఎమ్మెల్యే మెప్పు కోసం పోటీపడ్డారు . ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఈతకోట సత్యవతి కోమలి అనంతలక్ష్మి మాజీ సర్పంచ్ సుంకర సత్యవేణి ఆత్మ ఛైర్మన్ పబ్బినీడి రాంబాబు ఏపీఎం సువార్తమ్మ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దువ్వూరి సురేష్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగాబత్తుల వెంకట సుబ్బారావు మండల పార్టీ అధ్యక్షుడు గణపతి బాబులు కార్యదర్శి జి .పణి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల సూరిబాబు అరిగెల బలరామమూర్తి రవణం రాము కాజా సురేష్ ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్ పంచాయతీ కార్యదర్శి ఎస్ బి ఎస్ శర్మ పలువురు నాయకులు వందలాదిగా డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.







'8 మందిని దత్తత తీసుకోవాలి అనుకుంటున్నా'

పిల్లల్ని దత్తత తీసుకోవాలి అనుకుంటున్నానని కథానాయిక అదితి రావు హైదరి అన్నారు. అంతేకాదు పేద పిల్లల విద్యకు కూడా సహాయం చేయాలి అనిపిస్తోందని పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో ఇవి జరుగుతాయని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. 'నాకు పిల్లలంటే ఇష్టం. ఎనిమిది, కుదిరితే ఇంకా ఎక్కువ మంది చిన్నారుల్ని దత్తత తీసుకోవాలి అను కుంటున్నా. చాలా రోజులుగా ఈ ఆలోచన ఉంది . కానీ ఎప్పుడూ దీని గురించి మాట్లాడలేదు. మరో రెండేళ్లలో నా ఆశ తీరుతుందని ఆశిస్తున్నా. దత్తత తీసుకోవడం అనేది మనుషులుగా మనం చేయగలిగే అతి గొప్ప పని. కానీ దీని గురించి ఇప్పుడే మాట్లాడాలి అనుకోవడం లేదు. ఎందుకంటే తర్వాత మీరు నా తలకు తుపాకీ గురి పెట్టి, దాని గురించే అడుగుతుంటారు (నవ్వుతూ)'. 'దక్షిణాదిలో నా కోసం ప్రత్యేకమైన ప్రపంచం తలుపులు తెరుచుకున్నాయి. 2016లో నేను మణిరత్నంతో కలిసి 'చెలియా' (2017లో విడుదలైంది) సినిమా కోసం పనిచేశా. 2018లో 'సమ్మోహనం'లో నటించా. తమిళంలో ధనుష్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తున్నా. ఈ సినిమాకు ఆయనే దర్శకత్వం వహిస్తున్నారు. అదేవిధంగా 'సైకో', 'మిస్కిన్' అనే థ్రిల్లర్ చిత్రాల్లోనూ నటిస్తున్నా. నేను ఎ.ఆర్. రెహమాన్ సర్ కోసం ఓ పాట పాడాను. అదేవిధంగా ఆయన మేనల్లుడు జి.వి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్న ఓ పాటను పాడబోతున్నా'. 'చిన్నతనంలో నాకు ముంబయి, సినిమాల గురించి ఏమీ తెలియదు. కానీ ఓ హీరోయిన్ కావాలి, దర్శకులతో కలిసి పనిచేయాలి అని ఉండేది. సంజయ్ లీలా భన్సాలీ, మణి శర్మతో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. అలాంటి దర్శకులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. ఓ సినిమా విషయానికి వస్తే మంచి దర్శకుడు, బృందం వీటికి మించి ఏదీ ముఖ్యం కాదు. మీకు ఎంతో నైపుణ్యం ఉంది.. కానీ దర్శకుడు దాన్ని వెండితెరపై చక్కగా చూపించలేకపోతే ఫలితం ఉండదు కదా'. తిరిగి హిందీ సినిమాల్లో నటించడం గురించి చెబుతూ.. 'నేను మాట్లాడగలిగే (హిందీ) చోటుకి మళ్లీ రావడం సంతోషంగా ఉంది. దక్షిణాదిలో సినిమాలకు సంతకం చేయడం వల్ల బాలీవుడ్‌కు కొన్ని రోజులు దూరమయ్యా. అదే విధంగా నా వద్దకు ఎటువంటి స్క్రిప్టులు కూడా రాలేదు (హిందీలో). కానీ తిరిగి వచ్చిన తర్వాత కొన్ని స్క్రిప్టులు విన్నా. త్వరలో నా కొత్త హిందీ సినిమా ప్రకటన రావొచ్చు' అని అదితి చెప్పారు.





ర్యాంప్‌పై తూలి పడబోయి!

సౌత్ నుంచి ముంబై పరిశ్రమకు వెళ్లి టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న బ్యూటీ యామీ గౌతమ్. ఫెయిర్ %ఒ% లవ్లీ బ్రాండ్ అంబాసిడర్‌గా యామీకి దక్కిన గుర్తింపు అంతా ఇంతా కాదు. ఈ అమ్మడు బాలీవుడ్‌లో కాబిల్ లాంటి ప్రయోగాత్మక చిత్రంలో హృతిక్ సరసన ప్రయోగాత్మక పాత్రలో నటించి మెప్పించింది. అంధురాలైన ప్రేమికురాలిగా ఎమోషనల్ పెర్ఫామెన్స్‌తో మైమరిపించింది. కెరీర్ డెబ్యూ సినిమానే విక్కీడోనర్ లాంటి బ్లాక్ బస్టర్ తో ఎంట్రీ ఇచ్చి యూత్ గుండెల్లో స్థానం సంపాదించుకుంది. అందుకే యామీ కెరీర్ ఓ వెలుగు వెలుగుతోంది. రీసెంట్ గా-ాబట్టి గుల్ మీటర్ చాలు అనే ప్రయోగాత్మక చిత్రంలోనూ చక్కని పాత్రలో నటించి మెప్పించింది. రెండు వారాల క్రితం రిలీజై సంచలన విజయం సాధించిన విక్కీ కౌశల్ ఊరి : ది సర్జికల్ స్ట్రైక్ చిత్రంలో పల్లవి శర్మ అనే పాత్రలో నటించి మైమరిపించింది. ఇలా వన్ బై వన్.. వరుసగా హిందీలో బెస్ట్ చిత్రాల్లో నటిస్తూ యామీ అంతకంతకు క్రేజు పెంచుకుంటోంది. అలాగే సామాజిక మాధ్యమాల్లో నిరంతరం అభిమానులకు టచ్ లో ఉంటోంది. ప్రస్తుతం పలు హిందీ చిత్రాలకు సంతకాలు చేసిన యామీ ముంబై లాక్మే ఫ్యాషన్ వీక్ తొలిరోజు ర్యాంప్ వాక్ తో అదరగొట్టేసింది. అయితే ఈ వేదికపై యామీ హైహీల్స్ ఇబ్బంది పెట్టాయి. నేలపై వేలాడుతూ పొడవుగా ఉన్న తన డ్రెస్ కి హై హీల్స్ తాకి జారి పడబోయి తమాయించుకుంది. ఈ వీడియోల్ని బాలీవుడ్ మీడియా పదే పదే లైవ్ చేస్తూ టీఆర్పీ ఆట ఆడింది. ర్యాంప్ షోల్లో వార్డ్ రోబ్ మాల్ ఫంక్షన్ సహజంగా చూస్తున్నదే. అయితే అలాంటిది కాదు కానీ ఆ సమయంలో యామీ ఆ ప్రమాదం నుంచి తనని తాను కవర్ చేసుకున్న తీరు ఆసక్తికరం.

కోటి ఇస్తానంటున్నారట..

పోటుగాడు, జేమ్స్ బాండ్, సెల్ఫీ రాజా.. చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన సాక్షి చౌదరి..ఆ సినిమాలు పెద్దగా విజయాలు సాధించకపోయినా అమ్మడి అందాల ఆరబోత బాగా గుర్తుండిపోయాయి..ఇప్పుడు ఈ అందాల ఆరబోతే అమ్మడిని ఇబ్బంది పెడుతున్నాయని చెప్పుకొని బాధపడింది. సోషల్ మీడియా లో చాలామంది తప్పుగా మాట్లాడుతున్నారని..ఒక రాత్రికి వస్తే..ఎంత తీసుకుంటావు..? అని కొంతమంది అడిగితే..మరికొంతమంది కోటి రూపాయలు ఇస్తా వస్తావా అంటూ ఆఫర్ ఇస్తున్నారని అమ్మడు వాపోయింది. నటిగా ఆకట్టుకోవడం.. ప్రేక్షకుల్ని ఉత్సాహపరచడమే నా పని.. అయితే కాస్త హాట్ డోస్ పెరిగినా చూసి ఆనందించండి. నటి అయినంత మాత్రాన అంత చులకనగా చూడాల్సిన అవసరం లేదు. నాకు ఆఫర్స్ ఇచ్చే వాళ్లు పెద్ద మూరు?లు. ఇంకోసారి ఇలా చేస్తే వాళ్ల బండారం బయటపెడతా' అంటూ వార్నింగ్ ఇచ్చింది.







ఘనంగా నులుకుర్తి పుట్టినరోజు వేడుకలు

పలు సేవా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు

కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, రూరల్ మండలం కో ఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కాకినాడ నగరం కాంగ్రెస్ కార్యాలయం, కళావెంకట్రావు భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేకును ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులు కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలం జడ్పిటిసి గా, పెదపూడి మండలం జడ్పిటిసిగా సేవలు అందించిరన్నారు. 2009 కాకినాడ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైన నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి రాంబాబు, ఆకుల వెంకటరమణ, పెద్దాడ సుబ్బారాయుడు, కోలా ప్రసాద్ వర్మ, దాట్ల గాంధీ రాజు, కడియాల శీనువాసు ,మోహన్, పైండా రామ్ కుమార్, పిల్లి సతీష్, చెక్క ఫణికుమార్, కొప్పాడి గోపాలకృష్ణ కంభం రాజబాబు, వింజరపు సుబ్బారాయుడు, టి.రమణమూరి, దవులూరి ధన కోటి, బత్తిన లలిత, బాజిబోయన వెంకటేష్ నాయుడు, కర్నె సతీష్, దీపాటి సత్యంబాబు, పలివెల రఘు, మాణిక్యల రావు తదితరులు పాల్గొన్నారు.

తూరంగిలో..

రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు నులుకుర్తి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని కాకినాడ రూరల్ మండలం తూరంగి గల జనావళి సేవాసంస్థ వృద్ధుల అనాథ ఆశ్రమంలో కాకినాడ నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బత్తిన లలిత,ధనకోటి ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు అన్న దానం చేసారు. ఈ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులుకుర్తి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని, అలాగే భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో లలిత తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదనంగా వసూళ్ళు

- గ్యాస్ డోర్ డెలివరీ ధరల తేడాపై వాపోతున్న ఈతకోట గ్రామస్తులు



కోస్తా ఎన్ కౌంటర్, రావులపాలెం : మండలంలోని ఈతకోట గ్రామంలో గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీలో కేంద్ర ప్రభుత్వం అందించే ధరలు ఒకలా ఉంటే గ్రామాల్లో ఇంటి ఇంటికి చేరుకునే డోర్ డెలివరీలో వచ్చే సరికి మరోలా గ్యాస్ సిలిండర్ ధరలు ఉంటున్నాయని ఫోన్లో బుక్ చేసుకున్న తర్వాత వచ్చే మెసేజ్ ధరలు కంటే ప్రతీ ఇంటికి డోర్ డెలివరీ చేసే విధానంలో గ్యాస్ సిలిండర్‌లకు అధిక సంఖ్యలలో అదనంగా ఎక్కువగా వసూళ్లు చేస్తున్నారని ఈతకోట గ్రామ ప్రజలు వాపోతున్నారు. సదరు గ్రామానికి చెందిన ఒక వితంతు మహిళ గ్యాస్ సిలిండర్ను తమ మొబైల్లో జనవరి నెల31వ తేదీ సాయంత్రం పూట బుక్ చేసుకోగా 521416 బుకింగ్ అయినట్టు బుకింగ్ మెసేజ్ రాగా తర్వాత 2/ 2 / 2019 తేదీ శనివారం నాడు రశీదు నెంబరు1126480 రూ 687 :00 అని తమ సెల్ ఫోన్ కు మెసేజ్ వచ్చిందని అయితే తమ ఇంటికి గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ చేసిందకు అక్షరాలా 730 రూపాయిలు వరుకు వసూళ్లు చేసారని ఆమె తెలియజేసింది గ్రామంలో గ్యాస్ సిలిండర్ ధర ఒక్కోడుక్కున ఒక్కో రకంగా రూ 720 నుండి 730 .760 రూపాయిలు వరుకు అధికంగా అధిక సంఖ్యలో ఎక్కువగా ఒక్కో సిలిండర్‌కు ఒక్కో సారి ఒక్కో రకంగా సిలిండర్ ధర కంటే ఎక్కువగా రూపాయిలు వసూళ్లు చేస్తున్నారని సామాన్య ప్రజలు గగ్గోలు పెడుతున్నారు పైగా ఈతకోట గ్రామంలోనే అతి స్వల్ప దూరంలో గ్యాస్ సిలిండర్‌ల గొడౌన్స్ ఉన్నా కానీ కేంద్రం ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కంటే కొద్దీ స్వల్ప దూరానికే గ్యాస్ సిలిండర్ ధరకంటే రూ అధిక సంఖ్యలో అదనంగా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారుల దీనిపై ద ృష్టి సారించిం అక్రమ వసూళ్లు ను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు.


దేశాభివృద్ధిలో యువత కీలకం





కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర ఉంటుందని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఇంద్రపాలెం ఎస్సై విజయ శంకర్ సూచించారు. కాకినాడ రూరల్ మండలంలో ఇంద్ర పాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలను వాడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో పయనించాలన్నారు. బాలికలు, మహిళలు పట్ల గౌరవ భావంతో మెలగాలన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. మత్తు పదార్థాలు అటువంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైతే దీనికి తల్లిదండ్రులు బాధ్యులు అవుతారు అని హెచ్చరించారు.ఇంద్ర పాలెం పరిసర ప్రాంతాల్లో యువత అల్లరి చిల్లరగా తిరుగుతున్నారని ఫిర్యాదు వచ్చిందన్నారు. అటువంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని, విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మీ చుట్టుపక్కల ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమే : ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



కోస్తా ఎన్‌కౌంటర్, రాయవరం : రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వనిదని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. యీ రోజు మండలంలోని కుతుకులూరు, రామవరం, పొలమూరు, అనపర్తి గ్రామములోని డ్వాక్రా మహిళలకు "పసుపు కుంకుమ కానుక -2" క్రింద రూ.10,000/-లు చెక్కుల పంపిణి మరియు పెరిగిన పెన్షన్‌లను లబ్ధిదార్లకు అందించే కార్యక్రమములలో పాల్గొన్నారు. యీ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్రం విడిపోయిన తరువాత 2014వ సంవత్సరంలో ఎన్నికల ముందు వచ్చే ప్రభుత్వం మన రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలైన యివ్వగలుగుతుందా అన్న సందేశం రాష్ట్ర ప్రజలకు అందరికి వచ్చిందని, అట్టి పరిస్థితులలో మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపించగల అనుభవం వున్న సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబునాయుడు అని ప్రజలు నమ్మి నోట్లువేసి చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిని చేశారు. ఎన్నికల్లో యిచ్చిన హామీ ప్రకారం రూ.200/-లు వున్న పెన్షన్‌న్ని రూ.1,000/-లు చేయడం జరిగింది. అదికూడా ప్రతి నెల కూడా ఒకటవ తేదీన పంపిణి చేయడం జరుగుతుందని, యీ రోజున వితంతువులకే కాకుండా వివిధ కారణాలు రీత్యా భర్తకు దూరంగా వున్న మహిళలకు, వివాహం కానీ మహిళలకు కూడా పెన్షన్ యిచ్చే కార్యక్రమం చేస్తున్నమని, అదే విధంగా జీవనశైలిని, జీవన విధానాన్ని దృష్టిలో వుంచుకుని కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు, మత్స్యకారులకు, 50 సంవత్సరాలకే పెన్షన్ యిచ్చే కార్యక్రమనికి చంద్రబాబునాయుడు గారు శ్రీకారం చుట్టారని, రజకులకు కూడా 50 సంవత్సరాలకే పెన్షన్ యిచ్చేకార్యక్రమం త్వరలో చెపట్టాబోతున్నామని తెలిపారు. ప్రస్తుతం పేద ప్రజల ఆర్థిక విధానాలను, వారి ఆరోగ్య ఖర్చులు వగైరాలను దృష్టిలో వుంచుకుని ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ సొమ్ములు వారికి సరిపోవు అనే ఉద్దేశ్యంతో పెన్షన్ సొమ్ములు పెంపుదల చేయాలనే ఆలోచనతో పెన్షన్ సొమ్ములను రెట్టింపు చేసి యివ్వడం జరుగుతుందని, కిడ్నీ సంబందిత వ్యాధితో బాదపడుతూ డెయాలసిస్ చేయించుకునే వారికి 3,500/-లు యిస్తున్నమని అదేవిధంగా రెండు చేతులు గాని, రెండు కాళ్ళు గాని లేని వికలాంగులకు అండగా వుండాలనే ఉద్దేశ్యంతో వారికి నెలకు రూ.10,000/-లు యివ్వలని, ముఖ్యంగా రైతులకు కూడా ఆర్థికంగా ఆదుకోవాలనే తలంపుతో ప్రతి రైతుకు నెలకు రూ.2,500/-లు నుండి రూ.3,000/-లు యిచ్చేలా ఆలోచన జరుగుతుందని, యీ సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మరల చంద్రబాబునాయుడు అధికారములోనికి రావాలని తెలిపారు.ప్రస్తుతం మన రాష్ట్రంలో 103 రకాలైన 65 వేల కోట్ల రూపాయల వ్యయంతో సంక్షేమ కార్యక్రమములు అమలుచేయడం జరుగుతుందని, మన నియోజికవర్గంలో యిప్పటి వరకు 689 కోట్ల రూపాయల వ్యయంతో ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి యీ నాలుగున్నర సంవత్సరాలలో చేశామని, 900 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సంక్షేమ కార్యక్రమ ముల అమలుచేస్తున్నామన్నారు. అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు సత్తి దేవదానరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రి వెంకటరామారెడ్డి, మాజీ ఎయమ్‌సి చైర్మెన్ సిరసపల్లి నాగేశ్వరరావు, ఆయ గ్రామాల మాజీ సర్పంచ్‌లో, ప్రత్యేక అధికారులు, డిసి చెర్మెన్ వెంకట రామారెడ్డి, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు, గ్రామశాఖ నాయకులు, జన్మభూమి కమిటి సభ్యులు, పార్టీ నాయకులు, మహిళ సంఘ సభ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20